RNI NO : TELTEL/2023/89146

Telugu Daily

# శెనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగుదినపత్రిక సంపుటి :2 సంచిక: 344 ఆదివారం 21 డిసెంబర్ 2025 పేజీలు :8 వెల రూ.5

Published from : Karimnagar Circulated to : Adilabad, Warangal, Hyderabad, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy

రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి

శెనార్తి మీడియా

ఆహ్వానం పలుకుతుంది

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేసేందుకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లలలో సంప్రదించగలరు.

77309 83966 98491 98098 9391343644



## ఇక ప్రజల్లోకి కేసీఆర్!

- నేడు తెలంగాణ భవన్‌కు..
- బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం
- నదీ జలాలు, ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ

03



## బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు

- అందుకే అవినీతి కేసుల్లో విచారణలు పక్కదారి
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

03




# దేశాన్ని నడిపించే వ్యవస్థకు పీఎస్సీలే పునాది

- న్యాయమైన నియామకాలే దేశ భవిష్యత్తు
- జాతీయ పీఎస్సీ సదస్సు ముగింపులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- దేశ పాలనకు వెన్నెముక : డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, డిసెంబర్ 20:** దేశ నిర్మాణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర అత్యంత కీలకమని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు. వికసిత భారత్ఏ2047 లక్ష్య సాధనలో పాలన నాణ్యతతో పాటు సంస్థలను నడిపే వ్యక్తుల నాణ్యతే నిర్ణాయకమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, అర్హత, నిష్పక్షపాతత్వం, నైతిక విలువలతో కూడిన అధికారుల ఎంపిక రాజ్యాంగబద్ధ సంస్థలైన పీఎస్సీల ప్రధాన బాధ్యత అని అన్నారు. మెరిట్ పాటించడమే కాదు, అది స్పష్టంగా కనిపించేలా ఉండాలి అని నొక్కి చెప్పారు. పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, అనామక మూల్యాంకనం, పాక్షికత లేని మార్కింగ్ విధానాలు తప్పనిసరని, అవకతవకలపై సున్నా సహనం పాటించాలని సూచించారు.

మిగతా 2 లో



## వైద్య విద్య ప్రమాణాల పెంపు

02

- పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంపుదల
- ఆదేశాలు జారీ చేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర

రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# బెంగాల్లో మహా జంగిల్ రాజ్

- చొరబాటుదారులకు అండగా మమత
- విరుచుకు పడ్డ ప్రధాని నరేంద్ర మోదీ



**కోల్‌కతా, డిసెంబర్ 20:** తృణమూల్ కాంగ్రెస్ సారథ్యంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ ప్రాపకం లభిస్తోందని విమర్శించారు. తహెర్‌పూర్‌లో శనివారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోనులో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమఉతం పాడుతుందని చెప్పారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు.

మిగతా 4 లో

## ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

- కేంద్రం తీరుపై మండిపడ్డ సోనియా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్ నడిపారని ఆరోపించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానే కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్

మిగతా 2 లో





## రాజధాని రైలు ఢీకొని 8 ఏనుగులు మృతి

04

# నేనైతే రేవంత్‌తో ఫుట్‌బాల్ ఆడుకుంటా

- రేవంత్ ఎవరితో ఫుట్‌బాల్ ఆడినా అక్కర్లేదు
- రేవంత్ లాగా చిల్లర రాజకీయాలు చేయను
- కాంగ్రెస్‌లో ఓ కాలు.. బిజెపిలో ఓ కాలు పెట్టింది రేవంతే
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

03





# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

- ఎల్బీనగర్ క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్
- అజ్మీర్ దర్గాకు సీఎం చాదర్ సమర్పణ



**హైదరాబాద్, డిసెంబర్ 20:** ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా భారీ మూల్యం చెల్లించి,

మిగతా 2 లో



## పంచాయతీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం

02



# నాంపల్లి కోర్టుకు సీఎం రేవంత్

**హైదరాబాద్, డిసెంబర్ 20:** సీఎం రేవంత్ రెడ్డి శనివారం నాంపల్లి ప్రజాప్రతినిధుల స్పెషల్ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ, తిరుమలగిరి, మట్టంపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలో నమోదైన కేసుల విచారణకు ఆయన హాజరు కావడం విశేషం. మూడు కేసులు ప్రధానంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు లేదా రాజకీయ కార్యక్రమాల సందర్భంలో నమోదయినవి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. కోర్టులో జడ్జి ముందు రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ పక్రియ పూర్తి చేశారు. మూడు కేసుల్లోనూ ఈ దశ పూర్తయిన నేపథ్యంలో తదుపరి విచారణ లేదా తీర్పు కోసం కోర్టు తేదీ నిర్ణయించనుంది. సీఎం హాజరుతో కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మీడియా, సామాన్యులను కోర్టు హాల్ సమీపంలోకి అనుమతించలేదు. కాంగ్రెస్ నేతలు ఈ కేసులను రాజకీయ కుట్రతో మోపినవని విమర్శిస్తున్నారు.

# రంగంలోకి సజ్జనార్ 'సిట్'

**ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు • ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం**




**హైదరాబాద్, డిసెంబర్ 20:** అక్రమ ట్యాపింగ్ కేసులో దాదాపు 21 నెలల తర్వాత తాజాగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. అయితే, 9మంది పోలీసు అధికారులతో ఏర్పాటైన ఈ సిట్‌కు హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ పర్యవేక్షణలో పనిచేయనున్నది. అయితే, కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు ఈ నెల 26 వరకు సుప్రీంకోర్టు గడువు ఇవ్వడంతో శనివారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కొత్త సిట్ సభ్యులతో మొదట సీపీ సజ్జనార్ సమావేశమయ్యారు. మొదట ఎక్కడి నుంచి విచారణకు ప్రారంభించాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు. ఇప్పటికే సిట్ సభ్యుల్లో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న విజయ్ కుమార్ కూడా ఉండటంతో ఆయన వద్ద కేసుకు సంబంధించి పూర్తి సమాచారం ఉంది. ఆయన హయాంలోనే కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదైంది. అనంతరం కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ నుంచి సీసీఎస్ ఆఫీసుకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మళ్లీ జూబ్లీహిల్స్ పీఎస్‌కు తీసుకొచ్చారు. విచారణలో భాగంగా సిట్ టీమ్ ప్రభాకర్ రావును ఓ ప్రత్యేక గదిలోకి తీసుకెళ్లి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి విచారిస్తున్నట్లుగా తెలుస్తోంది. టెలిగ్రాఫ్ యాక్ట్ నిబంధనలు ఉల్లంఘించి ఫోన్లు ట్యాప్ చేసేందుకు ఎవరి ఆదేశాల మేరకు ఆర్డర్లు జారీ చేశారనే విషయాలపై కూడా లాగుతున్నట్లుగా సమాచారం. కేసు నమోదైన తర్వాత కీలక ఆధారాలైన హార్డ్ డిస్కులు, ఎలక్ట్రానిక్ డేటా, ఫోన్లు, ల్యాప్‌టాప్, ఐక్లౌడ్ పాస్‌వర్డ్స్ ఏం చేశారు, ఎందుకు ధ్వంసం చేశారని సిట్ అధికారులు ప్రభాకర్ రావును ప్రశ్నిస్తున్నారు.

# కాసిపేట శివారులో పులి సంచారం

**మంచిర్యాల, డిసెంబర్ 20:** మంచిర్యాల జిల్లా కాసిపేట, బెల్లంపల్లి మండలాల శివారులో పెద్దపులి సంచారం అలజడి సృష్టిస్తుంది. బుగ్గ దేవాలయం సమీపంలో పెద్దపులిని ప్రత్యక్షంగా చూసిన పలువురు.. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీ సిబ్బంది బుగ్గ శివాలయ ప్రాంతాల్లో పరిశీలిస్తున్నారు. కాసిపేట మండలంలోని తిరుమలాపూర్ మీదుగా బుగ్గగూడెం ప్రాంతానికి వచ్చిన పెద్దపులి.. అక్కడ సంచరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల కాలంలో బుగ్గగూడ శివారులో పెద్దపులి ఓ బర్రెను హతమార్చిన విషయం తెలిసిందే. కాసిపేట, తిర్యాణి మధ్య విస్తరించి ఉన్న అడవుల్లో సంచరిస్తున్న పెద్దపులి మళ్ళీ జనావాసాలకు దగ్గరగా సంచరిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. బుగ్గ దేవాలయం వెనుక వైపు పెద్దపులి సంచరించగా, వాటి ఆధారంగా అది మాదారం వైపు వెళ్లినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు శివారు గ్రామాల్లో, బుగ్గగూడెం గ్రామ పంచాయతీలో పెద్దపులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలని డప్పు చాటింపు వేయించారు. అడవిలోకి వెళ్లొద్దని, పశువులను తీసుకుపోవద్దని, జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.

# అజ్మీర్ దర్గాకు ప్రభుత్వ చాదర్

హైదరాబాద్, డిసెంబర్ 20: అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి చాదర్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా సీంతో పాటు మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అలాగే టెమ్రిస్‌వైస్ చైర్మన్ ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తో పాటు ముస్లిం మైనారిటీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ చాదర్ సమర్పణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పట్ల గౌరవం, సమానత్వం, సోదరభావాన్ని చాటిందని పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.



# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారని తెలిపారు. అయితే, గతంలో సోనియాగాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిట్గీ ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు..



# పొగమంచు.. ప్రతికూల వాతావరణం

**మోడీ హెలికాప్టర్ వెనక్కి మళ్లింపు**

**కోల్‌కతా, డిసెంబర్ 20:** పశ్చిమ్ బెంగాల్ లోని ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అధికారులు దారి మళ్లించారు . షెడ్యూల్ ప్రకారం, మోదీ శనివారం ఉదయం 10:30 గంటలకు నేతాజీ సుభాశ్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగి, 11:15 గంటలకు హెలికాప్టర్ ద్వారా తాహెర్‌పుర్‌కు చేరుకోవాల్సి ఉండగా.. పొగ మంచు, అననుకూల వాతావరణం ఆటంకం కలిగించాయి. ఫలితంగా ఆయన అదే హెలికాప్టర్‌లో కోల్‌కతాకు తిరిగి వెళ్లాల్సి వచ్చింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకూ మోదీ అక్కడే వేచి చూశారని అధికారులు తెలిపారు. దీంతో ఆయన పర్యటన ఆలస్యమైనట్టు పేర్కొన్నారు. నాదియా జిల్లాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొని.. రూ.3,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించాల్సి ఉంది. దీంతో పాటు ఎన్‌హెచ్-34లోని బరజగులి-కృష్ణానగర్ సెక్షన్‌లో 66.7 కి.మీ నాలుగు లేన్ల విస్తరణ, ఉత్తర 24 పరగణాల జిల్లాలో అదే రహదారిలోని 17.6 కి.మీ. బరసత్-బరజగులి సెక్షన్‌లో నాలుగు లేన్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులు కోల్‌కతా, సిలిగురి మధ్య కీలక అనుసంధాన లింకులుగా పనిచేయనున్నాయి. అయితే.. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయన అక్కడకు వెళ్లలేకపోయారు.

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

మొదటి పేజీ తరువాయి

రోజ్‌గార్ అండ్ జీవికా మిషన్ బిల్లుకు ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించింది.దీనిపై సోనియాగాంధీ తొలిసారి స్పందించారు. మహాత్మాగాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించిందని, ఉపాధి హామీ పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసిందని తప్పుపట్టారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, భాగస్వాములతో సంప్రదింపులు జరపకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఈ మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు. 20 ఏళ్ల క్రితం మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు ఎంజీఎన్ఆర్ఈజీఏను పార్లమెంటులో ఏకాభిప్రాయంతో ఆమోదించాం. ఈ పథకంతో పేదల ఉపాధికి చట్టపరమైన హక్కు కలిగింది. తద్వారా గ్రామీణ పంచాయతీలు బలపడడానికి దోహదపడింది. ఎంజీఎన్ఆర్ఈజీఏతో మహాత్మాగాంధీ కలస సాకారానికి పటిష్టమైన అడుగు వేశాం' అని సోనియాగాంధీ చెప్పారు. దేశంలోని కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిల్లేని వారి ప్రయోజనాలపై మోదీ ప్రభుత్వం దాడి జరిపిందని, గత 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని సోనియాగాంధీ విమర్శించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏతో ఉపాధి వలసలకు క్లళెం పడిందని,



ఉపాధికి చట్టపరమైన హక్కు లభించిందని, గ్రామ పంచాయతీలు సాధికారత సాధించాయని చెప్పారు. అయితే ఎంజీఎన్ఆర్ఈజీఏపై ప్రభుత్వం ఇటీవల బుల్డోజర్ నడిపిందని, మహాత్మాగాంధీ పేరును తొలగించడమే కాకుండా హామీ పథకం రూపురేఖలనే మార్చేసిందని తప్పుపట్టారు. ఎవరినీ సంప్రదించకుండా, చర్చలు లేకుండా, విపక్షాలను ఖాతరు చేయకుండా కుట్రపూరితంగా ఈ మార్పులు చేసిందని అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని సోనియాగాంధీ తెలిపారు. ఎంజీఎన్ఆర్ఈజీఏను తేవడం, అమలు చేయడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించదని, అయితే ఇది ఎన్నడూ పార్టీ అంశంగా తీసుకోలేదని, జాతీయ, ప్రజా ప్రయోజనాలతో సంబంధం కలిగిన స్కీమ్‌గానే తాము భావించామని చెప్పారు. ఈ చట్టాన్ని బలహీనపరచడం ద్వారా మోదీ లక్షలాది మంది రైతులు, కార్మికులు, గ్రామీణ రంగంలో భూముల్లేని పేదల ప్రయోజనాలపై దాడి జరిపారని అన్నారు. ఈ దాడిని ప్రతిఘటించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 20 ఏళ్ల క్రితం తాను కూడా పేదప్రజానీకం ఉపాధి హక్కుల కోసం పోరాడానని, ఇవాళ తిరిగి కేంద్రం తెచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. తనతో పాటు లక్షలాది మంది కార్యకర్తలు ఇందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల చివరిరోజున 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును ఉభయసభల్లో ఆమోదించారు. ఆరోజు సాయంత్రం లోక్‌సభ ఆమోదించిన కొన్ని గంటల్లోనే ఎగువసభ అర్ధరాత్రి సమయంలో మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించింది. తగినంత సమయం ఇవ్వకుండా హడావిడిగా బిల్లుకు ఆమోదం తెలపడంపై విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. మొత్తంగా లోక్‌సభలో 8 గంటల సేపు, రాజ్యసభలో 5 గంటల సేపు చర్చ జరిగింది. జేపీసీ వేయాలన్న డిమాండ్‌ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. మహాత్మాగాంధీని అవమానించి, పని హక్కును అణిచివేసిన ప్రభుత్వ నిరంకుశత్వంపై పోరాడతామని మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు.

# దేశాన్ని నడిపించే వ్యవస్థకు పీఎస్సీలే పునాది

మొదటి పేజీ తరువాయి

డిజిటల్ పాలన, సామాజిక సమగ్రత, మౌలిక వసతులు, వాతావరణ చర్యలు వంటి జాతీయ ప్రాధాన్యాల అమలుకు నైతికత, నాయకత్వం, భావోద్వేగ మేధస్సు కలిగిన సివిల్ సర్వెంట్లు అవసరమని పేర్కొన్నారు. ప్రతిభా సేతు వంటి కార్యక్రమాల ద్వారా సరైన ప్రతిభను సరైన స్థానాలకు అనుసంధానించాల్సిన అవసరం ఉందన్నారు. మంచి పాలనకు పునాది వేయడంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కీలక పాత్ర పోషిస్తూ, వికసిత, ఆత్మనిర్భర్ భారత్ దిశగా దేశాన్ని ముందుకు నడిపిస్తాయని ఉపరాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు.




## దేశ పాలనకు వెన్నెముక : డిప్యూటీ సీఎం భట్టి

పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. న్యాయమైన, పారదర్శకమైన, సమగ్ర నియామక విధానాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు తగిన స్థానం దక్కుతుందని ఆయన అన్నారు. పరీక్షల నిర్వహణలో వార్షిక క్యాలెండర్ అమలు తప్పనిసరి అని, జాప్యాల వల్ల యువతలో నిరాశ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు ప్రణాళికతో పరీక్షలు నిర్వహిస్తే వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని చెప్పారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని ప్రశంసిస్తూ, కమిషన్ చైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు సంఖ్యలకే పరిమితం కాకుండా వాస్తవిక ఫలితాలు ఇచ్చేలా కమిషన్లు బాధ్యత వహించాలని, అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు అందేలా కోచింగ్, సడలింపులు, పర్యవేక్షణ వ్యవస్థలు బలోపేతం చేయాలన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థలని, రాజకీయ ప్రభావాలకు లోనుకాకుండా సంస్కరణలకు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు

- **పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంపుదల**
- **ఆదేశాలు జారీ చేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర**

**హైదరాబాద్, డిసెంబర్ 20:** రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇం_్లష్'లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇం_్లష్ క్లాసులు నిర్వహించడంతో పాటు, ఇందు కోసం ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటా విద్యార్థుల నుంచి హాస్టల్, మెస్ పేరుతో అదనపు ఫీజుల వసూళ్లపై నిఘా పెంచాలని ఆదేశించారు. అలాగే ప్రైవేట్ కాలేజీల్లో విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు, యాజమాన్యాల తీరుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెడికోల ఆత్మహత్యల నివారణకు కాలేజీల్లో సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పెరిగిన కాలేజీలకు అనుగుణంగా కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ పటిష్టం చేయడంతో పాటు సిబ్బంది పెంపునకు _( న్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాకుండా హెల్త్ యూనివర్సిటీ సేవలను వేగవంతం చేసేలా కార్యకలాపాలన్నీ పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలని నిర్ణయించారు. అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, లైబ్రరీలు, స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలు చేశారు.



# నేనైతే రేవంత్‌తో ఫుట్‌బాల్ ఆడుకుంటా

- రేవంత్ ఎవరితో ఫుట్‌బాల్ ఆడినా అక్కర్లేదు
- రేవంత్ లాగా చిల్లర రాజకీయాలు చేయను
- కాంగ్రెస్‌లో ఓ కాలు.. బిజెపిలో ఓ కాలు పెట్టింది రేవంతే
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** రేవంత్.. ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటాడో నాకు తెలియదు... నేను మాత్రం రేవంత్ రెడ్డిని ఫుట్‌బాల్ ఆడుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రేవంత్ ఇంట్లోని మహిళలను, పిల్లలను, మనవడి గురించి నేను మాట్లాడను. రేవంత్ రెడ్డి మాదిరి కుటుంబ సభ్యుల విషయంలో నేను చిల్లర రాజకీయాలు చేయనన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు హనీమూన్ ముగిసింది. ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు. కేసీఆర్ ఆదివారంఅన్ని విషయాలపై దిశానిర్దేశం చేస్తారని అన్నారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ మరోసారి ÷ర్ అయ్యారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి హనీమూన్ ముగిసిందంటూ ఆయన ఎద్దేవా చేశారు. శనివార తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. లోకల్ బాడీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్ కార్యక్రమం ఉంటుంది. కేసీఆర్ బహిరంగ సభలపై రేపటి సమావేశంలో నిర్ణయం ఉంటుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు...కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో ప్రెస్ మీట్ పెట్టి.. బీఆర్ఎస్ లోనే ఉన్నామనటం పెద్ద కామెడీగా ఉంది. పంచాయతీ ఎన్నికల విషయంలో రేవంత్ చెప్తోన్న 66శాతం నిజమైతే.. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైపోల్స్ కు రావాలి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ గా నేను ఫెయిల్ కాదు. నేను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక32జిల్లా పరిషత్, 136మున్సిపాలిటీలు గెలిచాము. రేవంత్ సీఎం అయ్యాక.. సొంత పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలిపించ లేదు. నేను ఐరన్ లెగ్ కాదు.. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే ఐరన్ లెగ్‌లు. పంచాయతీ ఎన్నికల దెబ్బకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ఇప్పట్లో నిర్వహించరు. మొదట మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారు. అలానే గ్రేటర్‌లో మున్సిపాలిటీల విలీనం సక్రమంగా జరగలేదు. జీహెచ్ఎంసీని మూడు కార్పోరేషన్లు చేయాలనేది రేవంత్ రెడ్డి ఆలోచనగా ఉంది. అయితే గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు పెట్టాలనే దానిపై కూడా సీఎంకు స్పష్టత లేదు. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది.ఫార్ములా ఈ రేస్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఏమీ లేదని రేవంత్‌కు అర్థమైంది. రేవంత్ పాలనకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. కాంగ్రెస్ పాలన దెబ్బకు పరిశ్రమలు ఆంధ్రకు వెళ్ళిపోతున్నాయి. విరూపాక్ష అనే కంపెనీ కర్నూలుకు వెళ్లింది. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. టైమ్ కోసం ఎదురు చూస్తున్నారు. సరైన సమయంలో కాంగ్రెస్ కు, రేవంత్ రెడ్డికి ప్రజలు సరైన తీర్పు ఇస్తారు. ఇక 42శాతం రిజర్వేషన్లు పార్టీ పరంగా ఇవ్వమని చెప్పటానికి రేవంత్ ఎవరు? మేము పార్లమెంట్ ఎన్నికల్లో 50శాతం, అసెంబ్లీ ఎన్నికల్లో 30శాతం సీట్లు బీసీలకు ఇచ్చాము. ఆయన నుంచి నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. మార్కెట్ యార్డ్ లు బీసీలకు ఇచ్చాము. అలానే విద్యా, ఉపాధిలో బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వరని అన్నారు. ఢిల్లీలో బీజేపీ ఎంపీ దుబే గృహప్ర వేశానికి తెలంగాణ సీఎం ఎందుకు వెళ్లారో రామచంద్ర రావు చెప్పాలి. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్ళల్లో జరుగుతున్నాయో మాకు తెలుసు. దేశ రాజధాని ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ లో రేవంత్ రెడ్డి ఇల్లు రీమోడల్ చేయించిందే బీజేపీ ఎంపీనే. తెలంగాణ సీఎం రేవంత్.. ఒక కాలు కాంగ్రెస్ లో.. మరొక కాలు బీజేపీలో ఉంచారు. కిషన్ రెడ్డితో మాకు అండర్ స్టాండింగ్ ఉందని అంటున్నారు. కిషన్ రెడ్డి మాకు చేసింది ఏంటో చెప్పాలి' అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

# నేడు తెలంగాణ భవన్‌కు కేసీఆర్

- సాగునీటి హక్కులపై సమరశంఖం
- బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ
- నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ
- ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ సిద్ధం
- మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కేసీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు.కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు

- అందుకే అవినీతి కేసుల్లో విచారణలు పక్కదారి
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌పై కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన.. అవినీతి మయంగా, దరిద్రంగా ఉందని ఆయన ధ్వజ మెత్తారు. తల నరికినా.. పైసా లేదని సీఎం రేవంత్ అంటు ఓన్నారని.. అందువల్లే ఇక్కడి ప్రజలు ఆంధ్రప్రదేశ్ లాగే డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకుంటున్నారని విమర్శించారు. ఈసారి ఎన్నికలు ఎప్పుడొచ్చినా అధికారం తమదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. తెలంగాణలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని పదేళ్ల నుంచి అంటున్నారు. ఈ రెండు పార్టీలు ఎప్పుడూ కలిసి పోటీ చేయలేదు. కానీ, కాంగ్రెస్ పార్టీతో కలిసి బీఆర్ఎస్ బరిలో దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే.. అవినీతికి పాల్పడిన కేసీఆర్‌ను జైలుకు పంపుతానన్న రేవంత్ రెడ్డి మాటలు ఏమైయ్యానని నిలదీసారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను జైలుకు పంపారా? కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో జైలుకు పంపారా? డ్రగ్స్ కేసులో జైలుకు పంపారా? ఫాం హౌస్ కేసులో జైలుకు పంపారా? కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తులు కాబట్టే కేసీఆర్ ఫ్యామిలిలో ఎవరినీ జైలుకు పంపలేదని ఇరు పార్టీలపై బండి సంజయ్ ధ్వజమెత్తారు .కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎన్నికలలో ఓడిన తర్వాత కేసీఆర్ ఎక్కడా కనబడలేదని.. అయితే ఫామ్ హౌజ్ లేదా యశోదా ఆసుపత్రిలో మాత్రమే కనిపిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఫామ్ హౌజ్ పాలను తెలంగాణ ప్రజలు కోరుకోవడం లేదన్న ఆయన.. పంచాయితీ ఎన్నికల్లో తమ పార్టీకి గతంలో 100 సీట్లు వస్తే.. ఇప్పుడు 600కు పైగా స్థానాలొచ్చాయన్నారు. లీకు వీరులు అన్ని పార్టీలోనూ ఉన్నారని ఈ సందర్భంగా కౌంటర్ వేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలన అద్భుతంగా సాగుతోందని బండి సంజయ్ కొనియాడారు. 'ఏపిలో కూటమి పాలనకు వందకు వంద మార్కులు పడతాయి. ఈ విషయంలో అనుమానాలున్నవారు మూర్ఖులు. అలాంటివారు ఆసుపత్రికి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకోవాలి. ఏపిలో అభివృద్ధిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది' అని కూటమి పాలనపై ప్రశంసలు కురిపించారు.

# పంచాయతీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

### 16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం



**హైదరాబాద్, డిసెంబర్ 20:** పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలికాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల ఫలితాలపై పోస్ట్మార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయ లేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో సరిగా పనిచేయని 16మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పు బట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా... ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు. అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలోనే దానికి బాధ్యులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.




# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

### జనవరిలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం

### ప్రతి జిల్లాలో రోడ్డు సేఫ్టీ ఫోర్స్, కమిటీ సమావేశాలు తప్పనిసరి

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబర్ 20:** రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి నెలలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్ బృందాలు ఏర్పాటు చేయాలని, ఈ నెలాఖరులోపు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కమిటీల సమావేశాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. రవాణా శాఖ, ఆర్టీసీ, పోలీస్, ట్రాఫిక్, విద్యా, సంక్షేమ శాఖలు సమన్వయంతో రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గత ఏడాది రాష్ట్రంలో 25,934 రోడ్డు ప్రమాదాలు %-% 7,949 మరణాలు సంభవించాయని పేర్కొంటూ, రాష్ డ్రైవింగ్, నిబంధనల ఉల్లంఘనే ప్రధాన కారణమన్నారు. విద్యార్థులు, డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, హెల్మెట్, సీటు బెల్ట్, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు అధికంగా ఉన్నందున ఎన్ఫోర్స్‌మెంట్ పెంచాలని, గోల్డెన్ అవర్‌లో క్యాష్‌లెస్ చికిత్స, రహవీర్ గుడ్ సమారిటన్ స్కీమ్ అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. 2025 జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలతో నిర్వహించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అభినందనలు పొందేలా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముంది

### కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 20:** పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉందని మాట్లాడుతారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ.. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. గతంలో సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కూడా అడిగారని గుర్తుచేశారు. పసలేని వాళ్లు తమ మీద ఆరోపణలు చేస్తే జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.రాజకీయ విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవుపలికారు. ఆదాయం వ్యక్తిగత అవసరాల కోసం జీహెచ్ఎంసీలో మునిసిపాలిటీలు , కార్పొరేషన్ల విలీనం చేశారని.. దీనిపై మొదటి నుంచి బీజేపీ అభ్యంతరం చెబుతోందన్నారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లను డబ్బు ఆశ , ఇతర అంశాలను సాకుగా చూపి కాంగ్రెస్‌లోకి రావాలని కోరుతున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏం ఉండదన్నారు. గ్రామంలోని ప్రతి అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధానమని స్పష్టం చేశారు. బీజేపీలో గెలిచిన సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల మీద అవగాహన ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి

### రాధాకృష్ణకు మంత్రి శ్రీధర్ బాబు స్వాగతం

**హైదరాబాద్, డిసెంబర్ 20:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ద్రౌపది ముర్ము ఇప్పటికే నగరానికి రాగా.. శనివారం సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. మధ్యాహ్న సమయంలో శంషాబాద్ విమానాశ్రయానికి ఆయన చేరుకోగా.. మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఘనస్వాగతం పలికారు. నేడు జరిగే పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల ముగింపు సదస్సులో ఉప రాష్ట్రపతి పాల్గొనున్నారు. మరోవైపు శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి.. రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈరోజు గచ్చిబౌలిలో బ్రహ్మ కుమారిస్ శాంతి సర్వోవర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క రాష్ట్రపతి ముర్ముకి ఘనస్వాగతం పలికారు. బ్రహ్మ కుమారిస్ 21వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. కాగా, రెండ్రోజుల పర్యటన సందర్భంగా నేడు హైదరాబాద్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతి.. నేరుగా రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లనున్నారు. అక్కడ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశ ముగింపు సెషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం రాజ్‌భవన్‌కి వెళ్లి రాత్రికి అక్కడే బస చేయనున్నారు. ఆదివారం ఉదయం శ్రీ రామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించే వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరవుతారు. అనంతరం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నేరుగా ఢిల్లీకి బయలుదేరుతారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటనల నేపథ్యంలో తెలంగాణ, హైదరాబాద్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# బీజేపీలో చేరిన నటి ఆమని

### మోదీ నాయకత్వంపై విశ్వాసంతో చేరినట్లు వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్ 20:** టాలీవుడ్ సీనియర్ నటి ఆమని రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. శనివారం ఆమె అధికారికంగా భారతీయ జనతా పార్టీ లో చేరారు. హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఆమని బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. రాంచందర్ రావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆమనీతో పాటు ప్రముఖ సినీ మేకప్ ఆర్టిస్ట్ శోభలత కూడా ఇదే వేదికపై కాషాయ గూటికి చేరారు. పార్టీలో చేరిన తర్వాత ఆమని మీడియాతో మాట్లాడుతూ.. తన మనసులోని మాటను పంచుకున్నారు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా గర్వించదగ్గ స్థాయికి చేరుకుంది. భారతీయురాలిగా గర్వపడేలా చేసిన ఆయన అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నాను అని ఆమని తెలిపారు.



## ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

- అప్రమత్తంగా ఉండాల్సిందే
- ప్రజలను హెచ్చరించిన సీపీ సజ్జనార్

**హైదరాబాద్, డిసెంబర్ 20:**

ఏపీకే ఫైల్స్, ఓటీపీ, బ్యాంక్ ట్రాన్సిషన్ పై అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బయట రాష్ట్రాల్లో ఉండి నిందితులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వేరొక స్టేట్స్ లో ఉన్న నిందితుల్ని గుర్తించడం, డబ్బును రికవరీ చేయడం కష్టంగా మారింది. ఈ సైబర్ మోసాల కారణంగా హైదరాబాద్ ప్రజలు రోజుకు కోటి రూపాయలు నష్టపోతున్నారు. అలానే సైబర్ నేరగాళ్లు రెండు విధాలుగా నేరాలకు పాల్పడుతున్నారు. ఒకటి పెట్టుబడి పేరుతో మోసం చేస్తున్నారు.... రెండోవది డిజిటల్ అరెస్ట్ తో మోసం చేస్తున్నారని హెచ్చరించారు. డిజిటల్ అరెస్ట్ తో ఎక్కువగా వృద్ధులు, రిటైర్డ్ ఉద్యోగులు మోసపోతున్నారు. ప్రజలు సైబర్ కేటుగాళ్లు, వాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏమైనా అనుమానాస్పద కాల్స్ వస్తే 1930కి లేదా 100కి కాల్ చేయాలన్నారు. రాబోయే పండుగలు సంక్రాంతి, క్రిస్మస్ సందర్భంగా సైబర్ నేరగాళ్లు ఆఫర్ల పేరుతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఇక మధుర నగర్‌లో ట్రాఫిక్ సమస్యల నివారణకు త్వరలో చర్యలు కూడా తీసుకుంటాం. మధుర నగర్ పోలీస్ స్టేషన్ ను త్వరలోనే ప్రజలకి అనువుగా అందుబాటులో ఉండే ప్రాంతంలో ఏర్పాటు చేస్తాం' అని సజ్జనార్ వెల్లడిరచారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పై కూడా సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో సిట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని, త్వరలో అన్ని వివరాలు తెలియజేస్తామని సజ్జనార్ వెల్లడిరచారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో అన్ని వివరాలు సేకరిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి సిట్ కార్యాలయం విషయంలో ఆలోచన చేస్తున్నామని, ప్రస్తుతం జూబ్లీహిల్స్ పీఎస్ లోనే ఫోన్ ట్యాపింగ్ సంబంధించి విచారణ సాగుతుందని తెలిపారు. మరోవైపు ఐ బొమ్మ రవి కేసు గురించి అడిషనల్ సీపీ శ్రీనివాస్ పలు విషయాలను వెల్లడిరచారు. 'ఐ బొమ్మ రవి విచారణ జరుగుతుంది. సమాధానాలు చేప్పడంలేదని బయట ఊహాగానాలు వస్తున్నాయి. మా స్టైల్ లో మేము విచారణ చేస్తున్నాము. అతని నుండి సమాధానాలు రాబడుతున్నాం' అని ఆయన వెల్లడిరచారు.

## దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ చేతులు

- మండిపడ్డ బిజెపి నేత

**న్యూఢల్లీ, డిసెంబర్20(ఆర్ఎన్ఎ):**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనపై భారతీయ జనతా పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. విదేశీ పర్యటనలో దేశ వ్యతిరేక శక్తులతో ఆయన చేతులు కలుపుతున్నారని ఆరోపించింది. దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టింది. అమెరికాకు చెందిన బిలియనీర్ జార్జ్ సోరోస్ రాహుల్‌కు సంబంధాలు ఉన్నాయనంటూ మరోసారి ఆరోపించింది. ఈ మేరకు ఆ పార్టీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. విదేశీ గడ్డపై దేశ వ్యతిరేకత శక్తులతో రాహుల్ గాంధీ చేతులు కలుపుతున్నారు. రాహుల్ గాంధీ, జార్జ్ సోరోస్ పేరుకే ఇద్దరు వ్యక్తులు. కానీ, వారి ఆత్మ ఒక్కటే' అని భాటియా వ్యాఖ్యానించారు. జర్మనీ పర్యటనలో బెర్లిన్‌లోని హెర్టీ స్కూల్ ప్రెసిడెంట్ కార్నిలియా వోల్‌తో రాహుల్ గాంధీ భేటీ అయిన ఫొటోను ఈ సందర్భంగా మీడియాకు చూపించారు. భారత వ్యతిరేక శక్తులతో రాహుల్ చేతులు కలుపుతున్నారనడానికి ఇదే నిదర్శనమని ఆరోపించారు. జార్జ్ సోరోస్‌కు చెందిన ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సెంట్రల్ యూరోపియన్ యూనివర్సిటీకి ఆమె ట్రస్టీ అని భాటియా పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు, సమావేశాల సమయంలో రాహుల్ గాంధీ ఇలా తరచూ విదేశీ పర్యటనలు చేయడం కొత్తేమి కాదన్నారు. తన పర్యటనలో భారత్ పట్ల ద్వేషం, దేశ సమగ్రతను దెబ్బతీసేందుకు కుట్ర పన్నే వ్యక్తులతో భేటీ అవుతుంటారని ఆరోపించారు.

## పొగమంచు..ప్రతికూల వాతావరణం

- మోడీ హెలికాప్టర్ వెనక్కి మళ్లింపు

**కోల్‌కతా, డిసెంబర్ 20:**

పశ్చిమ్ బెంగాల్ లోని ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అధికారులు దారి మళ్లించారు . షెడ్యూల్ ప్రకారం, మోదీ శనివారం ఉదయం 10:30 గంటలకు నేతాజీ సుభాశ్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగి, 11:15 గంటలకు హెలికాప్టర్ ద్వారా తాహెర్‌పుర్‌కు చేరుకోవాల్సి ఉండగా.. పొగ మంచు, అననుకూల వాతావరణం ఆటంకం కలిగించాయి. ఫలితంగా ఆయన అదే హెలికాప్టర్‌లో కోల్‌కతాకు తిరిగి వెళ్లాల్సి వచ్చింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకూ మోదీ అక్కడే వేచి చూశారని అధికారులు తెలిపారు. దీంతో ఆయన పర్యటన ఆలస్యమైనట్టు పేర్కొన్నారు. నాదియా జిల్లాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొని.. రూ.3,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించాల్సి ఉంది. దీంతో పాటు ఎన్‌హెచ్`34లోని బరజగులి`కృష్ణానగర్ సెక్షన్‌లో 66.7 కి.మీ నాలుగు లేన్ల విస్తరణ, ఉత్తర 24 పరగణాల జిల్లాలో అదే రహదారిలోని 17.6 కి.మీ. బరసత్`బరజగులి సెక్షన్‌లో నాలుగు లేన్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టులు కోల్‌కతా, సిలిగురి(ఐనీªఖజీబిజీ జీనిట ª◌ాత్గిªతిణబీసతి) మధ్య కీలక అనుసంధాన లింకులుగా పనిచేయనున్నాయి. అయితే.. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయన అక్కడకు వెళ్లలేకపోయారు. ప్రత్నామ్నాయంగా రోడ్డు మార్గాన వెళ్లాలనుకున్నా.. ఇతర షెడ్యూళ్లకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. దీంతో.. విమానాశ్రయంలోనోని వీఐపీ లాంచ్ నుంచే వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మోదీ. ఈ పర్యటన ముగిశాక రెండు రోజుల పాటు అస్సామ్‌కు వెళ్లనున్నారు.

## గౌహతి విమానాశ్రయంలో కొత్త టర్మినల్

**గౌహతి, డిసెంబర్ 20:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం గౌహతి లోని 'లోకప్రియ గోపీనాథ్ బార్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం' కొత్త ఇంటిగ్రెటెడ్ టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. ఈ టెర్మినల్ 'బాంబు ఆర్కిడ్స్' అనే కాన్సెప్ట్ తో రూపొందించారు. అంతేకాదు భారతదేశపు మొదటి ప్రకృతి నేపథ్య విమానాశ్రయ టెర్మినల్. ఇది ఏడాదికి 1.3 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందిస్తుంది. ఇది ఈశాన్య భారతంలోనే అతి పెద్ద విమానాశ్రయంగా రూపొందింది. 1.4 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కొత్త ఇంటిగ్రెటెడ్ టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు

# సిరియాపై అమెరికా ప్రతీకార దాడి!

- ఐసిస్ స్థావరాలపై క్షిపణుల వర్షం!

**న్యూయార్క్, డిసెంబర్20:** తమ సైనికులపై దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిజ్ఞకు, సిరియా గగనతలం సాక్ష్యంగా నిలిచింది. తమ బలగాలపై దాడికి పాల్పడిన ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) ఉగ్రవాదులే లక్ష్యంగా, అమెరికా బలగాలు సిరియాలో భీకర వైమానిక దాడులు జరిపాయి. ఉగ్రవాదుల శిక్షణా శిబిరాలు, ఆయుధ డిపోలను క్షిపణులతో నేలమట్టం చేశాయి. ఈ నెలలో, సిరియాలోని చారిత్రక నగరం పాల్మిరా సమీపంలో, అమెరికన్, సిరియా దళాల సంయుక్త కాన్వాయ్‌పై ఐసిస్ ఉగ్రవాదులు మెరుపుదాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు అమెరికన్ సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిపై తీవ్రంగా స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రతీకారం తీర్చుకుంటామని శపథం చేశారు. తమ సైనికుల మృతికి బదులుగా, అమెరికా సెంట్రల్ కమాండ్ పక్కా ప్రణాళికతో ఈ ప్రతీకార దాడులను నిర్వహించింది. కొన్ని రోజులుగా, సిరియాలోని ఐసిస్ ఉగ్రవాదుల కదలికలు, శిక్షణా శిబిరాలపై అమెరికా నిఘా వర్గాలు డేగ కన్నుతో పహారా కాశాయి. పక్కా సమాచారంతో, సరైన సమయం చూసి, ఐసిస్‌కు చెందిన శిక్షణా కేంద్రాలు, ఆయుధ డిపోలు, కమ్యూనికేషన్ కేంద్రాలపై క్షిపణులతో విరుచుకుపడ్డారు.






ఈ దాడుల్లో అనేక మంది ఉగ్రవాదులు మరణించారని, వారి కార్యకలాపాలకు కీలకమైన మౌలిక సదుపాయాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని అమెరికా రక్షణ శాఖ (పెంటగాన్) ప్రకటించింది. ఈ దాడుల ద్వారా, అమెరికా ప్రపంచానికి, ముఖ్యంగా ఉగ్రవాద సంస్థలకు ఓ గట్టి సందేశాన్ని పంపింది. "ఉగ్రవాదంపై పోరాటంలో భాగంగా, మా సైనికుల ప్రాణాలకు హాని తలపెట్టే ఏ శక్తినీ వదిలిపెట్టబోం. మా పౌరులపై దాడికి పాల్పడిన వారు ప్రపంచంలో ఏ మూలన ఉన్నా, వెతికి పట్టుకుని శిక్షిస్తాం." అని వైట్‌హౌస్ ప్రకటన చేసింది.

## రాజధాని రైలు ఢీకొని 8 ఏనుగులు మృతి



**గౌహతి:** అస్సాంలో జరిగిన రైలు ప్రమాదంలో 8 ఏనుగులు మృతిచెందాయి. సాయిరంగ్–న్యూఢిల్లీ మధ్య నడిచే రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు ఏనుగుల గుంపును ఢీకొట్టింది. అస్సాంలోని హొజాయ్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున 2.17 నిమిషాలకు ప్రమాదం జరిగినట్లు అధికారులు చెప్పారు. దీంతో ఆ మార్గంలో వెళ్తున్న రైళ్లకు అంతరాయం ఏర్పడింది. ఏనుగులను ఢీకొన్న రైలు పట్టాలు తప్పింది. అయిదు బోగీ లు డిరేల్ అయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎవరికీ గాయాలు కాలేదు. మిజోరం రాష్ట్రంలో ఐజ్వాల్ సమీపంలో ఉన్న సాయిరంగ్ నుంచి ఢిల్లీలోని ఆనంద్ విహార్ టర్మినల్ వరకు రాజధాని రైలు వెళ్తోంది. గౌహతి పట్టణానికి సుమారు 126 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన నేపథ్యంలో యాక్సిడెంట్ రిలీఫ్ రైళ్లు, రైల్వే అధికారులు ఆ ప్రాంతానికి హుటాహుటిన వెళ్లారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. రైలు పట్టాలు తప్పడం వల్ల.. ఏనుగుల శరీర భాగాలు ట్రాక్‌పై చెల్లాచెదురుగా పడినట్లు అధికారులు చెప్పారు. అస్సాం ఎగువ భాగంతో పాటు ఈశాన్యా రాష్ట్రాలకు వెళ్లాల్సిన రైళ్లకు అంతరాయం ఏర్పడింది. డిరేల్ అయిన కోచ్‌ల్లో ఉన్న ప్రయాణికులను ఇతర కంపార్ట్‌మెంట్లకు మార్చారు. అయితే ఎలిఫెంట్ కారిడార్ కాని ప్రాంతంలో ప్రమాదం జరగడం అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నది. రైల్వే ట్రాక్‌పై ఏనుగులు ఉన్నట్లు లోకో పైలెట్ గురించాడు. ఆ వెంటనే అతను ఎమర్జెన్సీ బ్రేక్‌లు వేశాడు. అయినా కానీ రైలును ఏనుగులు ఢీకొన్నాయి. ఆ ఫలితంగా రైలు పట్టాలు తప్పింది.

## సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీతో సంకటం

**గందరగోళంలో అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులు**

**అమెరికాను వీడి వెళ్లొద్దని గూగుల్ అడ్వయిజరీ**

**న్యూయార్క్, డిసెంబర్ 20:** అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ ఇప్పుడ కలకలం సృష్టిస్తోంది. ఈ కారణంగా చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్‌మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ కొందరు ఉద్యోగులను హెచ్చరించింది. అమెరికాను వీడి బయటకువెళ్లొద్దని అడ్వైజరీ జారీ చేసినట్లు ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. అమెరికాకు తిరిగి రావడానికి వీసా స్టాంపింగ్ అవసరమయ్యే ఉద్యోగులు నెలలపాటు ఎదురుచూడాల్సి వస్తుందని గూగుల్ న్యాయనిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యూఎస్ వీసాలపై ఉన్న సిబ్బంది అంతర్జాతీయ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈమేరకు యాజమాన్యం సిబ్బందికి మెయిల్ పంపింది. డిసెంబరు 15వ తేదీ నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగ్‌ను అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాంతో వీసా అపాయింట్‌మెంట్లలో జాప్యం ఎదు–రవుతోంది. ఎఫ్,జే,ఎం వంటి వీసాల పైనా ఈ ప్రభావం ఉంటుందని గూగుల్ నిపుణులు పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికా వెలుపల ఉన్నవారి విషయంలో మాత్రం ఎలాంటి సూచనలు చేయలేదు. కాగా.. కొత్త వెట్టింగ్ విధానం వల్ల వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి–మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రక్రియ మరింత ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో గూగుల్ అడ్వయిజరీ దీనిని సమర్థించేలా ఉంది. దీంతో వచ్చే ఏడాది వరకు ఉద్యోగులకు కష్టాలు తప్పేలా లేవు.






## జంగిల్ రాజ్ నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించాలి : మోదీ

**ఢిల్లీ, డిసెంబర్20:** జంగిల్ రాజ్ నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ బెంగాల్‌లో ఆయన పర్యటించారు. పశ్చిమ బెంగాల్‌లోని తాహేర్‌పూర్‌కు వెళ్లారు. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ ల్యాండింగ్ సాధ్యం కాలేదు. కొంతసేపు హెలిప్యాడ్‌పై చక్కర్లు కొట్టి కోల్‌కతా విమానాశ్రయానికి చేరుకుంది. ప్రధాని విమానాశ్రయం నుంచే వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన బంకిం చంద్ర ఛటర్జీకి నివాళులర్పించారు. వందేమాతరం బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి మంత్రమని, వందేమాతరాన్ని దేశ నిర్మాణానికి మంత్రంగా మార్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ పౌరులతో భుజం భుజం కలిపి నడుస్తోందని తెలిపారు. జీఎస్టీ బెంగాల్‌తో సహా దేశ వ్యాప్తంగా ప్రజలకు గొప్ప ఉపశమనం ఇచ్చిందని, దుర్గాపూజ, ఇతర పండుగల సమయంలో దేశవ్యాప్తంగా ప్రజల చాలా ప్రయోజనం పొందారన్నారు. బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ నుంచి రక్షణ లభిస్తోందని ఆరోపించారు. గంగానది బీహార్ మీదుగా బెంగాల్‌కు ప్రవహిస్తుందని, బీహార్ బెంగాల్‌కు మార్గం చూపిందని పేర్కొన్నారు. బెంగాల్‌ను జంగిల్ రాజ్ నుంచి విముక్తి చేయాలని పిలుపునిచ్చారు. తాను బెంగాల్ ప్రజలకు మనస్ఫూర్తిగా అంకితమయ్యానని, రాష్ట్రానికి నిధుల కొరత లేదన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా పెండింగ్‌లో ఉన్నాయన్న ఆయన.. బీజేపీని వ్యతిరేకించాలనుకుంటే టీఎంసీ వ్యతిరేకించవచ్చని, రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవడం అర్థరహితమన్నారు. బీజేపీకి ఒక అవకాశం ఇచ్చి, డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని రూ.3200 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించారు. నదియా జిల్లాలోని జాతీయ రహదారి–34లోని బర్జగులి–కృష్ణానగర్ సెక్షన్‌కు చెందిన 66.7 కిలోమీటర్ల పొడవైన 4వరుసల రహదారిని ప్రారంభించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బరాసత్–బర్జగులి సెక్షన్‌కు చెందిన 17.6 కిలోమీటర్ల పొడవైన నాలుగు వరుసల రహదారికి శంకుస్థాపన చేశారు.

# రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహించాలి

**శెనార్తి మీడియా, హైదరాబాద్/మంచిర్యాల :**

రాష్ట్రవ్యాప్తంగా రహదారి భద్రత మాసోత్సవాలు–2026ను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ, రోడ్లు భవనాల ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, అదనపు డీజీపీ మహేష్ భగవత్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా





మంత్రి మాట్లాడుతూ జనవరి నెలలో రహదారి నియమాలు, ప్రమాదాల నివారణపై నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఆర్టీసీ, రవాణా, విద్య, పోలీస్ శాఖలు, జిల్లా రహదారి భద్రత కమిటీల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. విద్యార్థులతో పోటీలు, రోడ్ సేఫ్టీ వాలంటీర్ల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ అధిక వేగం, హెల్మెట్ లేకుండా ప్రయాణం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రమాదకర ప్రాంతాల్లో సూచికలు, వేగనిరోధకాలు ఏర్పాటు చేస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన వారి లైసెన్సులు రద్దు చేస్తున్నామని చెప్పారు.



## కాంగ్రెస్ లో చేరిక

**శెనార్తి మీడియా, శంకరపట్నం :**

శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన నీటి సంఘం మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గాలి చిన్న మల్లయ్య యాదవ్ సోమవారం 30 మంది సీనియర్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన అనంతరం గాలి చిన్న మల్లయ్య మాట్లాడుతూ ముత్తారం గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ మారవేణి రాజయ్య, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, డీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ కనకం విద్యాసాగర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం రవీందర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పవన్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లె మహేష్, మారవేణి కృష్ణ, మాజీ సర్పంచ్ కటికిరెడ్డి చంద్రయ్య, రాజా వీరు, ఇజ్జిగిరు శ్రీనివాస్, కనకం కుమార్ పాల్గొన్నారు.



## మ్యాథ్స్ టాలెంట్ లో ప్రతిభ

**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

కేశవపట్నం మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థి తేజేశ్వర్ మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. శనివారం కేశవపట్నం జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో అద్భుతమైన ప్రతిభ చూపి ఈ నెల 28న కరీంనగ ర్ లో నిర్వహించనున్న జిల్లా స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ కు అర్హత సాధిం చారు. చిన్న వయసులోనే గణితంపై ఆసక్తి, నిరంతర సాధన, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఉపాధ్యా యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కే. ప్రభాకర్ తేజేశ్వర్ ను అభినందించి, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## 22న ప్రజావాణి వాయిదా

**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలు–2025లో గెలుపొందిన సర్పంచ్ లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈ నెల 22న నిర్వహించనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం విధుల్లో నిమగ్నమై ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఈ కారణంగా అదే రోజున నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 29 నుంచి యథాతథంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## బీజేపీ సర్పంచులకు సన్మానం



**శెనార్తి మీడియా, శంకరపట్నం :**

అధికార పార్టీకి దీటుగా బీజేపీ సర్పంచులను గ్రామాభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి చెప్పారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచులకు మండలంలోని మొలంగూర్ గ్రామంలో వీఎస్ఆర్ గార్డెన్ లో బీజేపీ మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ అధ్యక్షతన శని వారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలో బీజేపీ చరిత్రాత్మక విజయాలు సాధించిందని, గతంతో పోలిస్తే మెరుగైన స్థానాలు గెలుచుకున్నామని తెలిపారు. అధికార పార్టీకి దీటుగా మండలంలో బీజేపీ మంచి ఫలితాలు సాధించిందని, భవిష్యత్తులో శంకరపట్నంలో బీజేపీ పాగా వేయడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గెలిచిన సర్పంచులు కొయ్యడ కుమార్ యాదవ్, కొయ్యడ రజిత అశోక్, ఎన్నం మల్లేష్, మోరె స్వరుప రవి, దేవునూరి అంజలి సమ్మయ్యతో పాటు వివిధ గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మండల ఇంచార్జీ గుజ్జ శ్రీనివాస్, నాయకులు దొంగల రాములు, లోకేష్, దాసరపు నరేందర్, రాసమల్ల శ్రీనివాస్, చెర్ల శ్రీనివాస్ తో పాటు బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పాఠశాలల తనిఖీ

**శెనార్తి మీడియా, శంకరపట్నం :**

శంకరపట్నం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్ పాఠశాలను సమగ్ర శిక్ష అభియాన్ జాయింట్ డైరెక్టర్ వెంకట నరసమ్మ సందర్శించారు. శాఖాపరమైన విచారణలో భాగంగా ఆమె పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ పాఠశాల, జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులతో మాట్లాడి వారి విద్య, వసతి సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. వంటగది నుంచి భోజనశాల వరకు అన్ని గదులను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం పౌష్టికాహార ప్రమాణాలకు అనుగుణంగా మెనూ ప్రకారం అందుతున్నదీ లేదీ అడిగి తెలుసుకున్నారు. లైబ్రరీ, సైన్స్ ల్యాబ్స్, తరగతి గదులు, స్టోర్ రూమ్స్ ను సందర్శించిన జాయింట్ డైరెక్టర్ అక్కడి అపరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తం చేసి, వెంటనే మెరుగుదల చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ వారికి ఆత్మవిశ్వాసం, ఉత్సాహం కలిగించారు. అనంతరం ఉపాధ్యాయులు, అధ్యాపకులతో పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## అలరించిన పారమిత టెర్ర నోవా

**శెనార్తి మీడియా, కరీంనగర్ :**

కొత్తపల్లి మండలం పద్మనగర్ పార మిత హెరిటేజ్ స్కూల్ లో టెర్ర నోవా పేరిట శనివారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు అలరించాయి. పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టెర్ర నోవాలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే నృత్యాలు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. కార్యక్రమంలో భాగంగా మానవ జీవితం మూలాల నుంచి ఉన్నతస్థితి వరకు ఎదిగే దశ ఆధారంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించి విద్య, వ్యవ సాయం, రక్షణ రంగాల గొప్పతనంపై నృత్యాలు ప్రదర్శించారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో స్కాలర్‌షిప్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 6 నుంచి 9వ తరగతుల విద్యార్థులకు మొదటి బహు మతి రూ.75 వేలు, ద్వితీయ బహుమతి రూ.60 వేలు, తృతీయ బహుమతి రూ. 50 వేలు 4, 5 స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున నగదు బహుమతులను అందజేశారు. విద్యార్థులు పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీపడుతూ ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వీయూ ఎం. ప్రసాద్, హన్మంతరావు, హెచ్ఎం గోపీ కృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.



## 108 సేవలు వెలకట్టలేనివి

**శెనార్తి మీడియా, కరీంనగర్ :**



అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ప్రాణాధారంగా నిలుస్తున్న 108 అంబులెన్స్ సేవలు వెలకట్టలేనివని 108 ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ తెలిపారు. 24 గంటల పాటు అందుబాటులో ఉండే 108 అంబులెన్స్ అత్యవసర సమయంలో ఆపద్బాంధవుడిగా పనిచేస్తోందని చెప్పారు. ప్రథమ చికిత్స అందిస్తూ బాధితులను సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి ప్రాణాపాయం నుంచి కాపాడుతున్నట్లు వివరించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా 108 సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రస్తుతం 16 అంబులెన్సులు తిరుగుతుండగా, వీటిలో 33 మంది ఈఎంటీలు, 35 మంది పైలెట్లు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గడిచిన 20 నెలల కాలంలో మొత్తం 56,171 మంది బాధితులను ఆసుపత్రులకు తరలించినట్లు చెప్పారు. వీరిలో గర్భిణీలు 4,236 మంది, గుండె సంబంధిత బాధితులు 2,737 మంది, రోడ్డు ప్రమాద బాధితులు 5,839 మంది, ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారు 40,416 మంది ఉన్నట్లు వివరించారు. అంబులెన్సుల పనితీరు, సిబ్బంది సేవలు, వైద్య పరికరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ ఇటీవల చలి తీవ్రత పెరగడంతో శ్వాస, గుండె సంబంధిత కేసులు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో వృద్ధులు, పిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే 108 అంబులెన్స్ కు కాల్ చేసి సేవలు వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా 108 అంబులెన్స్ లో ఈఎంటిగా పనిచేస్తున్న గూడూరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో గత 18 ఏళ్లుగా 108 లో విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు 41 సాధారణ ప్రసవాలు నిర్వహించడంతో పాటు అనేక అత్యవసర కేసుల్లో ప్రథమ చికిత్స అందించానని చెప్పారు. తన సేవలను గుర్తించి 2023–24 సంవత్సరానికి ఉత్తమ ఈఎంటి ప్రశంస పత్రాన్ని మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందుకోవడం సంతోషంగా ఉందని వివరించారు.



# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి




**శెనార్తి మీడియా, కరీంనగర్:**



జనవరి 1 నుండి నిర్వహించే జాతీయ రహదారి భద్రతా మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలపై రవాణా, ఆర్ అండ్ బి, వైద్యశాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్, పోలీస్ విద్యాశాఖ తదితర అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్లు భవనాల శాఖ అధికారులు నోడల్ ఆఫీసర్లుగా ఉంటూ మాస ఉత్సవాల నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులు సమన్వయంతో నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్లను గుర్తించాలన్నారు. గత ఏడాది గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద తీసుకున్న చర్యలు వివరించాలని తెలిపారు. పాఠశాలలో, కళాశాలలో రోడ్డు భద్రతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల అవగాహన కోసం గత ఏడాది 2800 మంది విద్యార్థులు ట్రాఫిక్ పార్కును సందర్శించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని తెలిపారు. ఆర్టీసీ, పాఠశాల బస్సులలో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఆర్టీసీ ఆర్.ఎం రాజు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డంప్ యార్డు ఏర్పాటు ప్రాతిపాదనను విరమించుకోవాలి

- **ఆర్డీవోకు ప్రజా సంఘాల వినతిపత్రం**

**శెనార్తి మీడియా , హుజురాబాద్:** హుజురాబాద్ పట్టణంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని ప్రజా సంఘాలు ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించాయి. నాలుగు జిల్లాల మున్సిపల్ చెత్తను ఇక్కడికి తరలించే యోచనతో ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటాయని వారు హెచ్చరించారు. పరిసర గ్రామాల్లో శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ వంటి సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.



# చర్మంపై ఆయా భాగాల్లో దురద ఉందా..? అయితే ఈ చిట్కాలను పాటించండి..!

మన శరీరంలోని అతి పెద్ద అవయవాలల్లో చర్మం ఒకటి. అంతర్గత అవయవాలతో పాటు బాహ్య శరీరాన్ని కాపాడడంలో చర్మం ముఖ్యపాత్ర పోషిస్తుంది. శరీరంలోని ఇతర అవయవాల గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో అలాగే చర్మ ఆరోగ్యం గురించి కూడా అంతే జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. కానీ మనలో చాలా మంది దురద సమస్యతో బాధపడుతుంటారు. చంకలు, పిరుదులు, తొడల వంటి శరీర భాగాల్లో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటుంది. దురద వల్ల కలిగే బాధ అంతా కాదు. వ్యాయామం ఎక్కువగా చేయడం, బిగుతైన దుస్తులను ధరించడం, తడిగా ఉన్న దుస్తులను ధరించడం, అధికబరువు వంటి కారణాల వల్ల దురద ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. దురద కారణంగా చర్మం పొడిబారడంతోపాటు చర్మ సౌందర్యం కూడా తగ్గుతుంది. చర్మంపై వచ్చే దురదను మనం కొన్ని ఇంటి చిట్కాలను ఉపయోగించి సహజ సిద్దంగా తగ్గించుకోవచ్చు.



**వంటసోడా, కలబంద..**


ఒక గిన్నెలో 3 టేబుల్ స్పూన్ల వంటసోడాను తీసుకుని అందులో కొద్దిగా నీటిని వేసి మెత్తని పేస్ట్ లాగా చేసుకోవాలి. ఈ పేస్ట్ ను దురద ఉన్న చోట రాసి సున్నితంగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల దురద తగ్గుతుంది. వంటసోడాలో ఉండే ఆల్కలీన్ లక్షణాలు దురదను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే కలబంద ఆకుల నుండి గుజ్జును తీసి జెల్ లాగా చేసుకోవాలి. దీనిని దురద ఉన్న చోట రాయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. కలబంద గుజ్జు అందుబాటులో లేనివారు మార్కెట్ లో లభించే కలబంద జెల్ ను కూడా ఉపయోగించుకోవచ్చు. అదేవిధంగా మార్కెట్ లో మనకు అనేక రకాల పెట్రోలియం జెల్లీలు అందుబాటులో ఉన్నాయి. దురదను తగ్గించడంలో ఇవి కూడా మనకు సహాయపడతాయి. స్నానం చేసిన తరువాత దురద ఉన్న చోట పెట్రోలియం జెల్లీని రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల కూడా దురద తగ్గుతుంది.

**నెయ్యి, కొబ్బరినూనె..**

దురదను తగ్గించడంలో నెయ్యి కూడా ప్రభావవంతంగా పని చేస్తుంది. దురద ఉన్న చోట చర్మంపై రోజుకు రెండు సార్లు నెయ్యిని రాయాలి. ఇలా చేయడం వల్ల దురదతో పాటు మంట, ఎరుపుదనం కూడా తగ్గుతాయి. అలాగే దురదను తగ్గించడంలో కొబ్బరి నూనె ప్రభావవంతంగా పని చేస్తుంది. కొబ్బరి నూనెను రాయడం వల్ల దురద తగ్గడంతోపాటు చర్మం సున్నితంగా తయారవుతుంది.

**కలేండాలా క్రీమ్..**

ఈ క్రీమ్ ను బంతిపువ్వుల నుండి తయారు చేస్తారు. దీనిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు అధికంగా ఉంటాయి. దురద ఉన్న చోట చర్మంపై ఈ క్రీమ్ ను రాసుకోవడం వల్ల దురద నుండి చక్కని ఉపశమనం కలుగుతుంది.



# రోజూ ఉదయం పూట 10 నిమిషాల పాటు యోగా చేస్తే అద్భుతమైన లాభాలు

శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలను తగ్గించుకోవడానికి మనం అనేక రకాల వ్యాయామాలు చేస్తూ ఉంటాము. ఇలాంటి వ్యాయామాలల్లో యోగా కూడా ఒకటి. యోగాను ఎవరైనా కూడా చాలా సులభంగా చేయవచ్చు. చిన్న వయసు నుండే పిల్లలకు యోగా చేయడం నేర్పించడం వల్ల వారి ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుంది. రోజూ యోగా చేయడం వల్ల మనకు ఎంతో మేలు కలుగుతుంది. ఈ విషయాలను యోగా నిపుణులు తెలియజేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**రీసెట్ బటన్‌లాగా..**

ఉదయం చేసే ఈ యోగా మనకు ఒక రీసెట్ బటన్ లాగా పనిచేస్తుంది. రోజంతా మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. పది నిమిషాల పాటు యోగా, శ్వాస వ్యాయామాలు చేయడం వల్ల శరీరం స్థిరంగా ఉంటుంది. మనసు తేలికగా ఉంటుంది. సరళమైన శ్వాస వ్యాయామాలు చేయడం వల్ల ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయిలు మెరుగుపడతాయి. దీంతో శరీర శక్తి స్థాయిలు పెరుగుతాయి. అలాగే రాత్రంతా నిద్రపోవడం వల్ల కండరాలు బిగుతుగా తయారవుతాయి. శరీరం నొప్పులుగా అనిపిస్తుంది. అలాంటి వారు ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శరీర నొప్పులు తగ్గుతాయి. రోజూ యోగా చేయడం, సులభమైన ఆసనాలు వేయడం వల్ల మానసికంగా ఉత్సాహంగా తయారవుతారు. సులభంగా నిర్ణయాలు తీసుకోగలుగుతారు. మెదడు పదునుగా తయారవుతుంది.

**ఒత్తిడి హార్మోన్లు..**

అంతేకాకుండా ఉదయం పూట ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ శరీరంలో ఎక్కువగా ఉంటుంది. రోజూ ఉదయం యోగా చేయడం వల్ల ఈ హార్మోన్ స్థాయిలు అదుపులో ఉంటాయి. శరీరం, మనసు ప్రశాంతంగా ఉంటాయి. రోజూ యోగా చేయడం, శరీరాన్ని వంచడం వంటి కొన్ని ఆసనాలు వేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోజంతా అసౌకర్యం లేకుండా ఉంటుంది.

**వెన్నెముక ఆరోగ్యానికి..**

ఉదయం పూట యోగా చేయడం వల్ల వెన్నెముక ఆరోగ్యం మెరుగుపడుతుంది. కూర్చోవడం, నడవడం వంటివి మరింత సహజంగా అనిపిస్తాయి. అలాగే ప్లాంక్ లేదా బోట్ వంటి భంగిమలు చేయడం వల్ల నడుము కింద భాగం ఆరోగ్యం మెరుగుపడుతుంది. రోజూ యోగా చేయడం వల్ల భావోద్వేగాలు అదుపులో ఉంటాయి. 10 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల త్వరగా స్పందించే గుణం తగ్గుతుంది. దీంతో కోపం, ఆందోళన వంటివి తగ్గి ప్రశాంతంగా ఆలోచించే గుణం పెరుగుతుంది. ఈ విధంగా యోగా మన శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని యోగా నిపుణులు చెబుతున్నారు.

# కేవలం గోధుమలనే కాదు.. ఈ ధాన్యాలతోనూ రొట్టెలను చేసి తింటే మంచిది..!

మనం ఆహారంలో భాగంగా తీసుకునే వాటిలో చపాతీలు కూడా ఒకటి. వీటిని మనం గోధుమపిండితో తయారు చేస్తూ ఉంటాం. అధిక బరువుతో బాధపడే వారు, షుగర్ వ్యాధితో బాధపడే వారు వీటిని ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. గోధుమలతో చేసే చపాతీలు రుచిగా ఉన్నప్పటికీ వీటిని తీసుకోవడం వల్ల అంత వేగంగా బరువు తగ్గకపోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. గోధుమలకు బదులుగా ఇప్పుడు చెప్పే ధాన్యాలతో రొట్టెలను చేసుకుని తినడం వల్ల మనం మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని సూచిస్తున్నారు. గోధుమలకు బదులుగా తీసుకోదగిన ఇతర ధాన్యాల గురించి వారు వివరిస్తున్నారు.



**జొన్నలు, సజ్జలు..**

గోధుమలకు బదులుగా జొన్నలతో చేసిన రొట్టెలను తినడం వల్ల వేగంగా బరువు తగ్గవచ్చు. జొన్నలలో గ్లూటెన్ ఉండదు. అంతేకాకుండా ఫైబర్, ఐరన్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటితో రొట్టెలను చేసి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. పొట్ట నిండిన భావన కలుగుతుంది. ఎక్కువగా ఆకలి అవకుండా ఉంటుంది. జొన్నలను రోజువారి ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. అలాగే ఫైబర్, ప్రోటీన్ ఎక్కువగా ఉండే సజ్జలను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. సజ్జలతో రొట్టెలను చేసి తీసుకోవడం వల్ల ఆకలి త్వరగా తీరుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.

**రాగులు, రాజ్ గిర గింజలు..**

క్యాల్షియం ఎక్కువగా ఉండే రాగులను కూడా మనం గోధుమలకు ప్రత్యమ్నాయంగా తీసుకోవచ్చు. రాగులను తీసుకోవడం వల్ల ఆకలి నియంత్రణంలో ఉంటుంది. బరువు సులభంగా తగ్గవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అంతేకాకుండా రాజ్ గిర ధాన్యాన్ని తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిని అమరాంత్, తోటకూర గింజలు అని కూడా అంటారు. వీటిలో ఉండే ప్రోటీన్, అమైనో ఆమ్లాలు కండరాల ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఈ ధాన్యంతో రోటీలు చేసి తీసుకోవడం వల్ల సులభంగా జీర్ణం అవడంతోపాటు శరీరంలో అదనంగా పేరుకుపోయిన కొవ్వు కూడా త్వరగా కరుగుతుంది. అదేవిధంగా గోధుమలకు బదులుగా బార్లీతో కూడా రొట్టెలను తయారు చేసి తీసుకోవచ్చు. బార్లీతో చేసిన రొట్టెలను తీసుకోవడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. షుగర్ వ్యాధి అదుపులో ఉంటుంది. నడుము చుట్టూ ఉండే కొవ్వు త్వరగా కరుగుతుంది.

**కినోవా..**

ఇక కినోవా ధాన్యాన్ని తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్లు ఎక్కువగా కార్బోహైడ్రేట్ లు తక్కువగా ఉంటాయి. ఈ ధాన్యాన్ని తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు. వేగంగా బరువును తగ్గించే కుట్టు ధాన్యాన్ని కూడా గోధుమలకు బదులుగా తీసుకోవచ్చు. ఇవి గ్లూటెన్ రహిత ధాన్యం. వీటిని తీసుకోవడం వల్ల జీవక్రియ స్థాయిలు పెరుగుతాయి. దీంతో సులభంగా బరువు తగ్గవచ్చు. చివరగా మొక్కజొన్నలతో చేసిన రొట్టెలను కూడా గోధుమలకు ప్రత్యమ్నాయంగా తీసుకోవచ్చు. వీటిని తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇలా తరచూ గోధుమలనే కాకుండా వాటికి బదులుగా పైన చెప్పిన తెలిపిన ధాన్యాలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల బరువు తగ్గడంతోపాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది.

# కళ్ళ కింద నల్లటి వలయాలను ఇలా వదిలించుకోండి

కళ్ళ కింద నల్లటి వలయాలు కొన్నిసార్లు నిరంతర సమస్య కావచ్చు. తరచుగా నిద్ర లేకపోవడం వల్ల సంభవిస్తాయి. ఈ నల్లటి వలయాలు మిమ్మల్ని అలసిపోయినట్లు లేదా మీ వయస్సు కంటే పెద్దవారిగా కనిపించేలా చేస్తాయి. అయితే, ఇంటి నివారణాల సహాయంతో ఈ నల్లటి వలయాలను తగ్గించుకోవచ్చు. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం..

**నల్లటి వలయాలకు ప్రధాన కారణాలు**

నిద్ర లేకపోవడం
జ్వరంతో సహా అలెర్జీలు
హైపర్పిగ్మెంటేషన్ (శరీరం ఎక్కువ మెలనిన్ ఉత్పత్తి చేసినప్పుడు)
కళ్ళ చుట్టూ కొవ్వు కణజాలం తగ్గడం, సన్నబడటం
ఎక్కువసేపు ఎండలో ఉండటం
ధూమపానం
థైరాయిడ్ సమస్యలు
తగినంత నీరు తాగకపోవడం

**విశ్రాంతి తీసుకోండి:**

ఆహారంలో మార్పులతో పాటు, మీరు ప్రతిరోజూ కనీసం మూడు లీటర్ల నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. అదేవిధంగా, రాత్రి 7 గంటలలోపు రాత్రి భోజనం ముగించడానికి ప్రయత్నించండి. వీటన్నిటితో పాటు, మీరు ఎనిమిది గంటల విశ్రాంతి తీసుకునేలా చూసుకోండి.



**ఏం తీసుకోవాలి?**

చాలా మంది పని ఒత్తిడిని ఎదుర్కొంటారు. సరైన పోషకాహారాన్ని నిర్లక్ష్యం చేస్తారు. ఇది కళ్ళ కింద నల్లటి వలయాలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఉన్నవారు విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తినాలి. ఎందుకంటే విటమిన్ సి కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తుంది. నల్లటి మచ్చలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. అందువల్ల, మీ రోజువారీ ఆహారంలో నిమ్మ, ఆమ్లా, క్యాప్సికమ్, కివి, బెర్రీలు, జామ ఉండేలా చూసుకోవాలి. అలాగే, ఆకుకూరలతోపాటు విటమిన్ ఇ ఉన్న బాదం, అవకాడో, చిక్‌పీస్, వేరుశెనగ, దుంపలు వంటివి తీసుకోండి.



అండర్-19 వరల్డ్ కప్‌లో వరుస విజయాలతో జోరుమీద ఉన్న యువ భారత్ కీలక పోరుకు సిద్ధమైంది. ఆదివారం ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాక్‌తో టీమ్‌ఇండియా తలపడనుంది.

# కుర్రాళ్ల కుస్తీ!

## నేడే భారత్-పాక్ అండర్ 19 ఫైనల్

రెండు జట్లు బలబలాలను చూస్తే.. ఆయుష్ మాత్రే నాయకత్వంలోని టీమ్‌ఇండియా జట్టు మ్యాచ్‌లో ఫేవరెట్. లీగ్ దశలో పాకిస్థాన్‌ను భారత కుర్రాళ్లు 90 రన్స్ తేడాతో మట్టికరిపించారు. మరోసారి పాక్‌కు షాక్ ఇచ్చి, రికార్డు స్థాయిలో ఎనిమిదో టైటిల్‌ను పట్టేయాలని భారత జట్టు తహతహలాడుతోంది.

టోర్నీలో ఇప్పటివరకు 4 మ్యాచ్‌లు ఆడిన భారత్.. రెండు మ్యాచ్‌ల్లో 400కుపైగా స్కోర్లు చేసింది. దీనిని బట్టి భారత బ్యాటర్ల జోరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వైభవ్ సూర్యవంశీ, అభిజ్ఞాన్ కుందు ఇద్దరూ సూపర్‌ఫామ్‌లో ఉన్నారు. యూఏఈపై వైభవ్ 95 బంతుల్లో 171 రన్స్ చేయగా, మలేసియాపై అభిజ్ఞాన్ డబుల్ సెంచరీ (209) కొట్టాడు. మిడిల్ ఆర్డర్‌లో ఆరోన్ జార్జి నిలకడగా రాణిస్తున్నాడు. కాన్షిక్ చౌహాన్ ఫినిషింగ్ టచ్ ఇస్తున్నాడు. లీగ్ స్టేజ్‌లో పాకిస్థాన్‌పై 25 బంతుల్లో 38 రన్స్ చేసిన కెప్టెన్ ఆయుష్ మాత్రే నుంచి భారత్ భారీ ఇన్నింగ్స్ ఆశిస్తోంది. బౌలింగ్ విషయానికొస్తే.. పేసర్ దేపేశ్ దేవేంద్రన్ టీమ్‌ఇండియాకు కీలకం కానున్నాడు. దేవేంద్రన్ మంచి వేగం.. కచ్చితత్వంతో బంతులు విసురుతూ ఆదిలోనే వికెట్లు తీస్తున్నాడు. ఇతడు మలేసియాతో మ్యాచ్‌లో 22 రన్స్‌కే ఐదు వికెట్లు పడగొట్టాడు. మొత్తం మీద 4 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీశాడు. దీపేశ్ మరోసారి విజృంభిస్తే టీమ్‌ఇండియాకు తిరుగుండదు. అయితే, పాకిస్థాన్‌ను తక్కువ అంచనా వేయలేం. లీగ్ స్టేజ్‌లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో తప్ప మిగిలి వాటిలో పాకిస్థాన్ నెగ్గింది. సెమీస్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ బంగ్లాను 121 పరుగులకే ఆలౌట్ చేసి 16.3 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. ఓపెనర్ సమీర్ మిన్హాస్‌పై టీమ్‌ఇండియా బౌలర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే టోర్నీలో 299 రన్స్‌తో ఇతడు టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. పేసర్ అబ్దుల్ సుభాన్ బాల్‌తో అదరగొడుతున్నాడు. 3 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసిన సుభాన్‌ను టీమ్‌ఇండియా బ్యాటర్లు ఎలా ఎదుర్కొంటున్నారో చూడాలి. భారత్, పాకిస్థాన్ అండర్-19 ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీ స్టేడియంలో జరగనుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 10.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్, సోనీలివ్ ఓటీటీ ప్లాట్‌ఫాంలో మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది.



## అందుకే గిల్‌ను పక్కనబెట్టాం: సూర్య

టీ20 వరల్డ్ కప్‌లో మిడిలార్డర్ బలాన్ని పెంచేందుకే శుభ్‌మన్ గిల్‌ను పక్కన పెట్టాల్సి వచ్చిందని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. టాపార్డర్ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌తో పాటు రింకూ సింగ్ కోసం గిల్‌ను తప్పించాల్సి వచ్చిందని వివరణ ఇచ్చాడు. శుభ్‌మన్ గిల్ పేలవ ఫామ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోలేదని, అతని క్లాస్ బ్యాటింగ్‌పై తమకు ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో బోర్డ్ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగిన టీమ్ సెలెక్షన్ సమావేశంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సెలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం 15 మంది సభ్యులతో కూడిన భారత టీ20 ప్రపంచకప్ జట్టు వివరాలను చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. శుభ్‌మన్ గిల్‌తో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మపై వేటు పడింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సత్తా చాటిన ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్‌గా సెలెక్టర్లు ఎంపిక చేశారు. రింకూ సింగ్ రీఎంట్రీ ఇవ్వగా.. అక్షర్ పటేల్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు దక్కాయి.





## మళ్లీ ఫామ్‌లోకి వస్తా

ప్రపంచ కప్ ముంగిట తప్పకుండా ఫామ్ అందుకుంటానని సూర్యకుమార్ ధీమా వ్యక్తం చేశాడు. వచ్చే నెల 11 నుంచి న్యూజిలాండ్‌తో భారత్ ఐదు టీ20ల సిరీస్‌లో తలపడనుంది. ఈ విరామంలో ఫామ్ అందుకోవడంపై దృష్టిపెడతానని భారత కెప్టెన్ పేర్కొన్నాడు. 'కొంతకాలంగా ఫామ్‌లో లేను.



ప్రతి ఒక్కరూ తమ తమ కెరీర్లలో ఇలాంటి దశను ఎదుర్కొన్నారని నేను కచ్చితంగా అనుకుంటున్నా. నేను కూడా దీనిని అధిగమిస్తా. తప్పెక్కడ జరుగుతోంది, అందుకు ఏం చేయాలో నాకు తెలుసు. దానిపై పని చేయడానికి నాకు కొంత సమయం దొరికింది. మరికొన్ని రోజుల్లో న్యూజిలాండ్‌తో సిరీస్ ప్రారంభంకానుంది. తర్వాత కీలకమైన టీ20 ప్రపంచ కప్ ఉంది. సూర్య ఫామ్‌లోకి రావడాన్ని కచ్చితంగా చూస్తారు' అని సూర్యకుమార్ పేర్కొన్నాడు.

## పాండ్యా అత్యుత్తమం: సౌతాఫ్రికా హెడ్ కోచ్

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై సౌతాఫ్రికా హెడ్ కోచ్ షుక్రి కాన్రాడ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్ల మధ్య ఉన్న ఏకైక వ్యత్యాసం హార్దిక్ పాండ్యానేనని తెలిపాడు. జస్‌ప్రీత్ బుమ్రా కంటే హార్దిక్ పాండ్యానే ఎక్కువ ప్రభావం చూపాడని చెప్పుకొచ్చాడు. హార్దిక్ పాండ్యా వరల్డ్ బెస్ట్ ఆల్‌రౌండర్ అని కొనియాడాడు. అతనికే ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ ఇవ్వాలని కూడా అభిప్రాయపడ్డాడు. 'నిజాయితీగా చెప్పాలంటే జస్‌ప్రీత్ బుమ్రా కంటే హార్దిక్ పాండ్యానే ఈ సిరీస్‌లో ఎక్కువ ప్రభావం చూపాడు. బుమ్రా ప్రతిభను తక్కువ చేసి మాట్లాడటం నా ఉద్దేశం కాదు. కానీ ఈ సిరీస్‌లో ఇరు జట్ల మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం హార్దిక్ పాండ్యా. ఈ రాత్రి అతను ఆడిన ఇన్నింగ్సే మా విజయవకాశాలను దెబ్బతీసింది. తొలి మ్యాచ్‌లో కూడా భారత్ కష్టాల్లో ఉన్నప్పుడు అతను వచ్చి కీలకమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఫార్మాట్‌లోనే అత్యుత్తమ ఆటగాళ్లలో హార్దిక్ పాండ్యా ఒకడు అనడానికి ఈ సిరీసే నిదర్శనం. అతని ప్రదర్శన టాప్‌లో ఉంది. ఈ సిరీస్‌లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ఎవరో నాకు ఇంకా తెలియదు కానీ, అది అతనే కాకపోతే నేను చాలా ఆశ్చర్యపోతాను. కాబట్టి, రెండు జట్ల మధ్య అతనే అతిపెద్ద తేడా'అని షుక్రి కాన్రాడ్ చెప్పుకొచ్చాడు.



# 4 వికెట్లా.. 228 పరుగులా?

## ఇంగ్లండ్ బ్యాటర్లు అద్భుతం చేస్తారా?.. కంగారులే పైచేయి సాధిస్తారా?.. తిప్పేసిన ఆసీస్ స్పిన్నర్ లియాన్

యాషెస్ సిరీస్ సమం చేయాలనుకున్న ఇంగ్లండ్ ఇక ఆశలు వదులుకోవాల్సిందే. రెండు టెస్టుల్లో ఆస్ట్రేలియాకు కనీసం పోటీ ఇవ్వలేకపోయిన ఇంగ్లిష్ టీమ్.. అడిలైడ్‌లోనూ అదే తడబాటుతో ఓటమి అంచున నిలిచింది. ట్రావిస్ హెడ్(170) భారీ శతకంతో పుంజుకున్న ఆసీస్ నాలుగో రోజు కమిన్స్(3-24), నాథన్ లియాన్(3-64)ల విజృంభణతో గెలుపు దిశగా సాగుతోంది. వీరిద్దరి ధాటికి ఇంగ్లండ్ టాపార్డర్ కుప్పకూలగా.. జేమీ స్మిత్(2 నాటౌట్), విల్ జాక్స్(11 నాటౌట్) పోరాడుతున్నారు. ఆఖరి సెషన్‌లో వీరిద్దరూ పట్టుదలగా ఆడడంతో ఆట ముగిసే సరికి 6 వికెట్లు కోల్పోయి 207 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా గడ్డపై యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ మరో ఓటమికి చేరువలో ఉంది. ఇప్పటికే పెర్త్, బ్రిస్బేన్‌లో కంగుతిన్న పర్యాటక జట్టు చావోరేవో పోరులోనూ ఎదురీదుతోంది. అడిలైడ్ టెస్టు నాలుగో ఇన్నింగ్స్‌లో జాక్ క్రాలే(85) అర్ధ శతకంతో ఆశలు రేపినా.. కమిన్స్ (3-24), నాథన్ లియాన్(3-64) వికెట్ల వేటకు టాపార్డర్ కుప్పకూలింది. కమిన్స్ ఓవర్లో జో రూట్(39), లియన్ దెబ్బకు హ్యారీ బ్రూక్(30)లు తేలిపోయారు. స్వల్ప తేడాతో




బ్రూక్‌ను, బెన్‌స్టోక్స్(5)ను బౌల్డ్ చేసిన లియాన్ ఇంగ్లండ్‌ను విజయావకాశాల్ని దెబ్బతీశాడు. అర్ధ శతకంతో పోరాడిన క్రాలేను ఔట్ చేసి ఇంగ్లండ్‌ను ఓటమి అంచున నిలిపాడు లియాన్. ఆఖరి సెషన్‌లో జేమీ స్మిత్(2 నాటౌట్), విల్ జాక్స్(11 నాటౌట్)లు వికెట్ కాపాడుకోవడంతో ఆట ముగిసే సరికి 6 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. యాషెస్ సిరీస్ సమం చేయాలంటే ఇంగ్లండ్ విజయానికి 228 రన్స్ అవసరం. కానీ, చివరి రోజు వీరిద్దరూ సెంచరీలు సాధిస్తే తప్ప గెలుపు అసాధ్యం. ఒకవేళ తొలి సెషన్‌లోనే ఔటయ్యారంటే.. టెయిలెండర్లను కమిన్స్, లియాన్ చుట్టేయడం పక్కా. తొలి ఇన్నింగ్స్‌లో జోఫ్రా ఆర్చర్(5-53) చెలరేగగా ఆసీస్‌ను 371కే కట్టడి చేసిన ఇంగ్లండ్ బ్యాటర్ల వైఫల్యంతో మ్యాచ్‌పై పట్టు సాధించలేకపోయింది.



## భగవద్గీత చదివి ఒత్తిడిని అధిగమించా

దేశవాళీలో విధ్వంసక ఆటతో సెలెక్టర్లకు సవాల్ విసిరిన ఇషాన్ కిషన్ మళ్లీ నీలిరంగు జెర్సీ వేసుకోనున్నాడు. భగవద్గీత చదవడం ద్వారా ఒత్తిడి, కష్టాలను అధిగమించానని చెప్పాడీ హిట్టర్. న్యూజిలాండ్‌తో ఐదు టీ20 సిరీస్‌తో పాటు ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన 15మంది స్క్వాడ్‌లో ఇషాన్‌కు చోటు లభించింది. శవాళీలో మెరుపు ఇన్నింగ్స్‌లతో అవకాశం దక్కించుకున్నాడు. దాంతో.. రెండేళ్ల క్రితం చివరి టీ20 ఆడిన ఇషాన్ కిషన్‌ను మళ్లీ బ్లూ జెర్సీలో చూసే రోజులొచ్చేశాయి. టాపార్డర్‌లో రెండో వికెట్ కీపర్ ఉండాలనే ఉద్దేశంతోనే ఇషాన్‌కు చోటిచ్చామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు.

## వయ్యారి చిత్రం


సోనియా బన్సాల్

# సంక్రాంతి 2026 వార్

ప్రతి సంక్రాంతికి టాలీవుడ్‌లో క్రేజీ సినిమాలు పోటీపడటం సర్వసాధారణం. అయితే ఒక్కోసారి ఈ ఫెస్టివల్‌కు రెండు నుంచి మూడు సినిమాలు మాత్రమే బరిలో నిలిచేవి. కానీ ఈ ఏడాది మాత్రం ఏకంగా ఐదు క్రేజీ సినిమాలు పోటీపడుతున్నాయి. అందులో మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారుతో పాటు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ది రాజాసాబ్ కూడా ఉంది. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడితో కలిసి తన మార్కు ఫ్యామిలీ అంశాలతో ఎంటర్‌టైన్‌మెంట్ ప్రధానంగా చేసిన మూవీ మన శంకరవరప్రసాద్ గారు. 2025 సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం మూవీతో సందడి చేసి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకున్న అనిల్ రావిపూడి మరోసారి సంక్రాంతి బరిలోకి చిరుతో దిగుతున్నాడు. దీంతో ఈ సినిమాపై ఫ్యామిలీ ఆడియన్స్‌లో అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. జనవరి 12న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇక దీనికి రెండు రోజుల ముందు సంక్రాంతి సందడిని మొదలు పెడుతూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మూవీ ది రాజా సాడ్ రాబోతోంది. ప్రభాస్ కెరీర్‌లో ఫస్ట్ టైమ్ చేస్తున్న కామెడీ హారర్ మూవీ ఇది. పీపుల్ మీడియా బ్యానర్‌పై టి.జి. విశ్వప్రసాద్ అ్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మారుతికిది తొలి పాన్ ఇండియా స్టార్ మూవీ కావడంతో ఈందరి దృష్టి ఈ ప్రాజెక్ట్‌పై పడింది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, టీజర్, ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచేస్తున్నాయి. ఇక వీటితో పాటు మాస్ మహారాజా తొలి సారి తన పంథాకు పూర్తి భిన్నంగా చేస్తున్న ఫ్యామిలీ డ్రామా మూవీ భర్త మహాశయులకు విజ్ఞప్తి జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రాడబోతోంది. కిషోర్ తిరుమల కొంత విరామం తరువాత చేస్తున్న సినిమా ఇది. అషికా రంగనాథ్, డిపుల్ హయాతీ హీరోయిన్‌లు నటించిన ఈ మూవీపై కూడా మంచి ఎక్స్ పెక్టేషన్సే ఉన్నాయి. వీరితో సంక్రాంతి బరిలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు యంగ్ హీరోలు నవీన్ పొలిశెట్టి, శర్వానంద్ కూడా దిగుతున్నారు. నవీన్ పొలిశెట్టి దాదాపు రెండేళ్ల విరామం తరువాత చేసిన మూవీ అనగనగా ఒక రాజు మీనాక్షి చౌదరి హీరోయిన్. కామెడీ ప్రధానంగా సాగే ఈ సినిమా జనవరి 14న రిలీజ్ కానుండగా, శర్వానంద్ నటిస్తున్న ఫ్యామిలీ డ్రామా నారీ నారీ నడుమ మురారీ కూడా ఇదే రోజున ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ తెలుగు సినిమాలతో పాటు దళపతి విజయ్ తమిళ డబ్బింగ్ మూవీ జననాయకుడు జనవరి 9నే బరిలోకి దిగుతోంది. సంక్రాంతి బరిలో ఎన్ని సినిమాలు దిగుతున్నా ఈ రేసులో పైచేయి సాధించేది ఎవరనే చర్చ టాలీవుడ్‌లో మొదలైంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కామెడీ హారర్ థ్రిల్లర్ ది రాజా సాబ్‌తో బరిలోకి దిగుతున్నా తన క్రేజ్‌కు తగ్గ స్థాయిలో మాత్రం సందడి చేయలేకపోతోంది. కానీ మెగాస్టార్ మన శంకర వరప్రసాద్ గారు మాత్రం ఇప్పటికే ప్రేక్షకుల నుంచి అటెన్షన్‌ని గ్రాబ్ చేసి సంక్రాంతి సినిమాల రేస్‌లో ముందంజలో నిలచింది. మొదటి నుంచి ఓ కాన్సెప్ట్ ప్రకారం సినిమాని ప్రమోట్ చేస్తూ వస్తున్న అనిల్ రావిపూడి ఈ మూవీని తనదైన మార్కు పబ్లిసిటీలో సంక్రాంతి రేసులో ముందంజలో ఉండేలా చేయడం గమనార్హం. ఈ లెక్కన చూస్తే స్పీడు తగ్గిన ది రాజా సాబ్‌ని వెనక్కి నెట్టి సంక్రాంతి బరిలో బాక్సాఫీస్ వద్ద సిక్స్ కొట్టేది చిరంజీవే అని స్పష్టమవుతోంది.













## డబ్బు కోసం తప్పలేదు

బోల్డ్ బ్యూటీ రాధిక ఆప్టే క్యాస్టింగ్ కౌచ్‌పై సంచలన కామెంట్లు చేసింది. ముఖ్యంగా ఆ సమయం వస్తే ఎంతటి ధైర్యవంతులైనా సరే ఆ భయాన్ని అనుభవించాల్సిందే అంటూ చెప్పుకొచ్చింది. ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తన కెరియర్ గురించి.. ఇండస్ట్రీలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి చెప్పుకొచ్చింది. రాధిక ఆప్టే మాట్లాడుతూ.. 'ఒకప్పుడు ఆర్థిక సమస్యల కారణంగానే నేను సౌత్ లో సినిమాలు చేయాల్సి వచ్చింది. ఆ సమయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాను. ఇక తప్పని పరిస్థితిలో డబ్బు అవసరం కాబట్టే దక్షిణాది సినిమాలలో నటించాను. నిజానికి కొన్నిసార్లు సెట్స్‌లో భయంకరమైన అనుభవాలు కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది . మారుమూల పట్టణాల్లో షూటింగ్‌కి వెళ్తే.. సొంత సిబ్బందిని కూడా సెట్‌లోకి రానిచ్చేవారు కాదు. ఆ సమయంలో మహిళల గురించి అసభ్యకరమైన జోకులు వేసేవారు.





## ప్రేక్షకులదే తప్పు

అనుపమా పరమేశ్వరన్ నటించిన లేడీ ఓరియేంటెడ్ చిత్రం.. పరదా. ఈ బ్యూటీ నటించిన తొలి ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ ఇది. కానీ సినిమా అంచనాలు అందుకోలేకపోయింది. ఈ ఫ్లాప్ విషయంలో అనుపమ వాదన ఎంతో భిన్నంగా ఉంది. కమర్శియల్ సినిమాలకు ఉన్న ప్రాధాన్యత కాన్సెప్ట్ సినిమాలకు ప్రేక్షకులు ఇవ్వడం లేదని వ్యాఖ్యా నించింది. ఇమేజ్ ఆధారంగా తెలుగులో సినిమాలు ఆడుతున్నాయని అభిప్రాయపడింది. కానీ అవన్నీ పదేళ్ల క్రితం నాటి వ్యాఖ్యలు అన్నది గమనించలేకపోయింది.

## ఆ ఫీలింగ్ గొప్పది

పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో రాశీఖన్నా తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై పవన్ కల్యాణ్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతుంది. ఇటీవలే పవన్ కల్యాణ్‌కు రాశీఖన్నా బర్త్ డే విషెస్ చెబుతూ ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ సందర్భంగా లొకేషన్‌లో డైరెక్టర్ హరీష్ శంకర్, పవన్ కల్యాణ్‌తో సీన్ గురించి డిస్కషన్ చేస్తున్న స్టిల్‌ను షేర్ చేస్తూ.. పవన్ కల్యాణ్ సార్ మీ బలం, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో మీ ప్రయాణం మిలియన్ల మందికి స్ఫూర్తిని అందిస్తూనే ఉందంటూ క్యాప్షన్ కూడా పోస్ట్ చేసి నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఓ చిట్‌చాట్ సెషన్‌లో తాను ఎంతో అభిమానించే పవన్ కల్యాణ్‌తో సెల్ఫీ విషయమై ఆసక్తికర కామెంట్స్ చేసింది రాశీఖన్నా. పవన్ కల్యాణ్ సార్‌ను ఒక ఫొటో కోసం అసౌకర్యంగా ఫీలయ్యేలా చేయొద్దనిపించింది. కానీ ఒక రోజు పవన్ కల్యాణ్ తనకు తానే వచ్చి ఆయనతో ఓ ఫొటో దిగాలని అడిగారు. ఇది చాలా గొప్ప విషయం. అప్పుడు కలిగిన ఫీలింగ్ నా మాటల్లో చెప్పలేనంది రాశీఖన్నా. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతోంది.



## 27న నెట్‌ఫ్లిక్స్‌లోకి ఆంధ్ర కింగ్ తాలూకా

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'. తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది.



## బీజేపీలోకి సీనియర్ నటి ఆమని

టాలీవుడ్ సీనియర్ నటి ఆమని రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. శనివారం ఆమె అధికారికంగా భారతీయ జనతా పార్టీలో చేరింది. హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఆమని బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. రాంచందర్ రావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆమనీతో పాటు ప్రముఖ సినీ మేకప్ ఆర్టిస్ట్ శోభలత కూడా ఇదే వేదికపై కాషాయ గూటికి చేరారు. పార్టీలో చేరిన తర్వాత ఆమని మీడియాతో మాట్లాడుతూ.. తన మనసులోని మాటను పంచుకున్నారు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా గర్వించదగ్గ స్థాయికి చేరుకుంది. భారతీయురాలిగా గర్వపడేలా చేసిన ఆయన అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నాను అని ఆమని తెలిపారు. మోదీ ప్రభుత్వం సనాతన ధర్మ పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని ఆమె పేర్కొన్నారు. పదవుల కోసం కాకుండా, కేవలం సామాన్య ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు స్పష్టం చేశారు.

Printed, Published and Owned by **V SAMPATH,** and Printed at Sharada Printers, H.No 1-6-6, Shastri Road, Karimnagar, Dist: Karimnagar -505001,Telangana State, and Published from 8-5-137, Gayathri Nagar, Karimnagar (Karimnagar District) 505001,Telangana State. **Editor: V SAMPATH. RNI NO : TELTEL/2023/89146** Email: shenarthimedia@gmail.com. Phone No: **9391343644**